రహదారి మరమ్మతులకు మోక్షం

- నల్లగొండ – మల్లేపల్లి రోడ్డుకు పీరియాడికల్ మెయింటనెన్స్ పనులు
- రూ.10కోట్ల నిధులు మంజూరు
- నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి కోమటిరెడ్డి
- తీరనున్న ప్రయాణికుల కష్టాలు


గుర్రంపోడు : గుంతలమయంగా ఉన్న ప్రధాన రహదారి

గుర్రంపోడు : గుంతలమయంగా మారి ప్రమాదకరంగా అస్తవ్యస్తంగా ఉన్న మండల పరిధిలోని నల్లగొండ– మల్లేపల్లి ప్రధాన రహదారికి ఎట్టకేలకు మోక్షం లభించనుంది. పీరియాడికల్ మెయింటనెన్స్ క్రింద రూ.పది కోట్లతో నిర్మాణ పనులకు రాష్ట్ర రోడ్డు భవనాల శాఖమంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆదివారం శంకుస్థాపన చేశారు. రెండు మూడు రోజుల్లో పనులు ప్రారంభకానున్నాయి. మండల పరిధిలోని 122కిలోమీటరు నుంచి 148 కిలోమీటరు వరకు లచ్చుగూడెం స్టేజీ నుంచి పాల్వాయి వరకు గల 26 కిలోమీటర్ల రహదారిలో మధ్యలో అక్కడక్కగా కలిపి గుంతలు లేని రోడ్డు 12 కిలోమీటర్లుగా లెక్కతేల్చారు. ఈ 12 కిలోమీటర్లను ఎలాంటి మరమ్మత్తులు చేయరు. గుంతలుగా ఉన్న భాగాలన్నీ కలిపి 14 కిలోమీటర్లుగా లెక్కించి ఈ భాగాల్లో దెబ్బతిన్న బీటీ లేయర్‌ను పూర్తిగా తొలగించి ఫీటున్నరలోతుగా తవ్వి వైట్ మిక్స్‌తో నింపి బీటీ చేయనున్నారు. ఈ లెక్కన 14 కిలోమీటర్ల మేరకు రోడ్డును మరమ్మతులు చేయనున్నారు. రెండు మూడు నెలల్లోనే పనులు పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇవ్వడంతో పనులు యుద్ధప్రాతిపదికన చేపట్టేందుకు అధికారులు ప్రయత్నాలు ప్రారంభించారు.

జాతీయ రహదారి మంజూరయ్యే వరకు..

నల్లగొండ నుంచి దేవరకొండ వరకు 50 కిలోమీటర్ల రహదారిని జాతీయ రహదారిగా అభివృద్ధి చేయాలని రాష్ట్ర రోడ్డు భవనాల శాఖామంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఇటీవల కేంద్రమంత్రి నితిన్ గడ్కరీని ప్రతిపాదనలు అందజేశారు. జాతీయ రహదారిగా నిధుల మంజూరుకు మరింత సమయం పట్టేలా ఉన్నందున అప్పటివరకు ప్రమాదరహిత రహదారిగా మార్చాలని ఈ రోడ్డుకు మరమ్మత్తులకు అంచనాలు రూపొందించి టెండర్లు పిలిచారు. గతంలో 9సార్లు ఈ రోడ్డు మరమ్మత్తులకు టెండర్లు పిలిచినా కంట్రాక్టర్లు ముందుకు రాలేదు. తాజాగా ఈ రోడ్డు మరమ్మత్తుల అవసరాన్ని గుర్తించి కంట్రాక్టరును ఒప్పించి టెండర్‌కు వచ్చేలా అధికారులు, ప్రజాప్రతినిధులు ఒప్పించారు. ఎట్టకేలకు రోడ్డు మరమ్మత్తులకు మోక్షం లభించడంతో ప్రజలు హర్షం వ్యక్తంచేస్తున్నారు. పనులు త్వరితగతిన జరిపించి మూడు నెలల్లో పూర్తి చేయాలని ఆదేశాలు ఉన్నాయని ఆర్అండ్‌బీ ఏఈ అనిత తెలిపారు.

ప్రయాణ కష్టాలు తీరుతాయి



ఎట్టకేలకు నల్లగొండ– మల్లేపల్లి రోడ్డుకు మోక్షం లభించడం ఎంతో ఆనందంగా ఉంది. ఈ రోడ్డులో నిత్యం ప్రయాణించాలంటే గుంతలతో ఒళ్లు గుల్లయి ఒంటి నొప్పులు వస్తున్నాయి. తరుచూ ప్రమాదాలు జరుగుతున్న కనీస మరమ్మత్తులు కూడా ఇంతవరకు చేయలేదు. ఇకపై ప్రయాణం సులభతరమవుతంది.

– వడ్డగోని గంగాధర్ గౌడ్ ప్రయాణికుడు, నడికూడ

మంత్రి, ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు



కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన కొద్ది రోజుల్లోనే ఈ రోడ్డు నిర్మాణానికి అధిక ప్రాధాన్యత నిచ్చి మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి నిధులు మంజూరు చేయించారు. రోడ్డు నిర్మాణాన్ని మూడు నెలల్లోనే పూర్తి చేయిస్తానని మంత్రి హామీ ఇచ్చినందున అధికారులు పనులు వేగవంతంగా జరిపించాలి. ఏళ్ల తరబడి ఈ రోడ్డు కష్టాలు ఇకపై తీరనున్నాయి.

– మండలి లింగయ్య, కాంగ్రెస్ నాయకుడు

పాఠశాల అభివృద్ధికి సహకారం అందిస్తా


అక్షర ప్రత్యేక సంచికను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి, ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి

నిడమనూరు : ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు, అభివృద్ధికి సహకారం అందిస్తానని ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి అన్నారు. మండలంలోని ఎర్రబెల్లిలో ప్రభుత్వ పాఠశాల ఏర్పాటై 70ఏళ్లు అవుతున్న సందర్భంగా అక్షర ప్రత్యేక పుస్తకాన్ని ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డితో కలిసి ఆదివారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామంలోని మేరెడ్డి రామకృష్ణారెడ్డి 5ఎకరాల భూమిని ఇవ్వడంతో ప్రభుత్వం పాఠశాల ఏర్పాటైందన్నారు. పాఠశాల అభివృద్ధికి గ్రామానికి చెందిన ఎందరో కృషి చేశారని వారికి ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వ వసతి గృహం తిరిగి ప్రారంభించడానికి కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి, ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డిలను పూర్వ విద్యార్థులు శాలువా కప్పిసన్మానించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ రామేశ్వరిమట్టారెడ్డి, పాఠశాల హెచ్ఎం శంకరయ్య, పాఠశాల పూర్వ హెచ్ఎం రామారావు, ఉపాధ్యాయులు కోటిరెడ్డి, గోపాల్‌రెడ్డి, స్థానిక నాయకులు మేరెడ్డి కృష్ణారెడ్డి, పూర్వ విద్యార్థులు, స్థానికులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఛత్రపతి శివాజీ విగ్రహం కూల్చడం హేయమైన చర్య


నిరసన వ్యక్తం చేస్తున్న హిందూవాహిని సభ్యులు

మిర్యాలగూడ అర్బన్ : ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహం కూల్చడం హేయమైన చర్య అని హిందూ వాహిని జిల్లా అధ్యక్షులు పెద్దబోయిన రామకృష్ణ డిమాండ్ చేశారు. పట్టణంలోని ఇందరిమ్మకాలనీలోని శివాజీ మహారాజ్ విగ్రహంతో పాటు స్థూపాన్ని సైతం కూల్చి చిత్రపటాన్ని చెత్తలో పడేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆదివారం పట్టణంలోని ఇందరిమ్మ కాలనీలో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం డీఎస్పీ కె. రాజశేఖరరాజ్‌కు విగ్రహాన్ని ధ్వంసం చేసిన చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని కోరుతూ ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో హిందూ వాహిని జిల్లా ఉపాధ్యక్షులు మధు, పట్టణ ప్రధాన కార్యదర్శి రాజేష్, కార్యదర్శులు సురేష్, నాగేశ్వర్‌రావు, సతీష్, మురళి చారి, నరేష్, శంకర్, గౌతం, పాల్గొన్నారు.

క్లుప్తంగా

సీజ్ చేసిన వాహనాలకు వేలం

దేవరకొండ : దేవరకొండ ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్ పరిధిలో వివిధ కేసుల్లో సీజ్ చేసిన వాహనాలకు ఈనెల 12న వేలం పాట నిర్వహించనున్నట్లు దేవరకొండ ఎక్సైజ్ సీఐ మోహన్‌కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. వేలం పాటలో పాల్గొనాలనుకునే వారు టూ వీలర్ వాహనాలకు రూ.10వేలు, ఫోర్ వీలర్ వాహనాలకు రూ.30వేలు డిపాజిట్ చేసి పేరు నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు. వేలం పాటలో ఎలాంటి వాహనం కొనని పక్షంలో చెల్లించిన డిపాజిట్ తిరిగి ఇవ్వనున్నట్లు తెలిపారు. జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఆధ్వర్యంలో నిర్వహించే వేలంలో పాల్గొనే వారు 12వ తేదీ 8గంటల్లోగా తమ పేరును నమోదు చేసుకోవాలని ఆయన కోరారు.

బీజేపీ జిల్లా కార్యదర్శిగా రాములు

చింతపల్లి : బీజేపీ జిల్లా కార్యదర్శిగా చింతపల్లి మండల కేంద్రానికి చెందిన చెనమోని రాములు నియమితులయ్యారు. ఈ మేరకు ఆదివారం మండల బీజేపీ నాయకులు ఆయనను శాలువా, పూలమాలలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని అన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి విజయానికి కృషి చేస్తానని అన్నారు.

బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడిగా నరేందర్‌రెడ్డి



డిండి : బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడిగా మండల పరిధిలోని కందుకూర్ గ్రామానికి చెందిన వానం నరేందర్‌రెడ్డిని నియమించారు. ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగిడి మనోహర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు వర్షిత్‌రెడ్డి, దేవరకొండ అసెంబ్లీ కన్వీనర్ ఏటి.కృష్ణకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. బీజేపీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

ఘనంగా వీడ్కోలు సమావేశం


వీడ్కోలు సమావేశాన్ని జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ : పట్టణంలోని వాసవీనగర్‌లోని ఎస్‌వీ మోడల్ హైస్కూల్‌లో ఆదివారం పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి హాజరై వార్షిక పరీక్షలో పతో తరగతి విద్యార్థులు భయాన్ని వీడి 10జీపీఏ సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వాసవీ క్లబ్ ఐపీసీ మాశెట్టి శ్రీనివాస్, రాష్ట్ర మిల్లర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు కర్నాటి రమేష్, సామ శ్రీనివాస్, అమృతరెడ్డి, మహేందర్‌రెడ్డి, సుధాకర్, శ్రీలక్ష్మీ, శ్రీనివాసచారి, శ్యామ్‌సుందర్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, వీరవల్లి శ్రీనివాస్, సైదిరెడ్డి, రమేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేటి నుంచి ఆలయ బ్రహ్మోత్సవాలు


బ్రహ్మోత్సవాలకు సిద్ధమైన ఆలయం

నల్లగొండ: పట్టణంలోని రవీంద్రనగర్‌లో ఉన్న విజయగణపతి దేవాలయ సన్నిధిలో సరస్వతి, భ్రమరాంబసమేత మల్లికార్జున, అభయాంజనేయ, సుబ్రమణ్యేశ్వర స్వామి ఆలయ సముదాయంలో సోమవారం నుంచి ఈ నెల 13 వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. 11న గణపతిపూజ, మండపరాధన, సహస్ర కుంకుమార్చన, 12న రుద్రహోమం, సరస్వతి, దుర్గ, లక్ష్మీ పురుష శ్రీసూక్త హోమం, 13న పూర్ణాహుతి, అన్నదానం ఉంటుందని పేర్కొన్నారు. హోమంలో పాల్గొనే దంపతులు రూ.316, అభిషేకం చేసే భక్తులు రూ.116, కుంకుమార్చనకు రూ.101 చెల్లించి తమ పేర్లు నమోదు చేసుకోవాలని నిర్వాహకులు తెలిపారు.

ఉచిత వైద్యశిబిరం

నల్లగొండటౌన్ : శ్రావ్య స్పీచ్ హియరింగ్ సెంటర్ వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం వినికిడి పరీక్షల ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. వినికిడి సమస్యతో బాధపడుతున్న వారికి డాక్టర్ రమ్య వినికిడి పరీక్ష నిర్వహించి రాయితీతో వినికడి యంత్రాలు అందజేశారు.

సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని మంత్రికి వినతి


దేవరకొండ : మంత్రికి వినతిపత్రం అందజేస్తున్నఉద్యోగులు


డిండి : మంత్రి కోమటిరెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న సీపీఐ నాయకులు

దేవరకొండ : సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పురుద్ధరించాలని కోరుతూ సీపీఎస్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి వినతిపత్రం అందించారు. ఆదివారం దేవరకొండకు వచ్చిన మంత్రికి ఈమేరకు వినతిపత్రం అందజేసి ఆ సంఘం నాయకులు మాట్లాడారు. 2004 తర్వాత నియామకమైన రాష్ట్ర ప్రభుత్వ ఉపాధ్యాయ, ఉద్యోగులకు ప్రభుత్వం పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు పేర్కొన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని వినతిపత్రంలో ప్రభుత్వాన్ని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో శిరందాసు రామదాసు, మీసాల మల్లిఖార్జున్, శశికుమార్, శ్రీను పాల్గొన్నారు.

సీపీఐ నాయకుల వినతి

డిండి : దేవరకొండ నియోజకవర్గం కేంద్రంలో ఆదివారం పలు అభివృద్ధి పనుల శంకుస్థాపనకు వచ్చిన మంత్రి కోమటిరెడ్డికి మండల పరిధిలోని కందుకూర్, రహమంతాపూర్, తవక్లాపూర్, చెర్కుపల్లి, డిండి గ్రామాలకు వెళ్లే బీటీరోడ్డు గుంతలమయంగా మారిందని, రీ బీటీ వేయడానికి నిధులు మంజూరు చేయాలని సీపీఐ నాయకులు వినతిపత్రం అందజేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో సీపీఐ నాయకులు నర్సింహారెడ్డి, తూం బుచ్చిరెడ్డి, మైనోద్దిన్, వెంకటరమణ పాల్గొన్నారు.

నేడు సీతారామాలయంలో సంప్రోక్షణ మహోత్సవం


సీతారామాలయానికి రంగులు వేస్తున్న కార్మికుడు

హాలియా : పట్టణంలోని సీతారామాంజనేయ స్వామి దేవస్థానంలో సోమవారం నుంచి మూడు రోజుల పాటు అష్టబంధన మహాలయ సంప్రోక్షణ మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ మేడేపల్లి మోహన్‌రావు ఆదివారం తెలిపారు. సీతారామాలయాన్ని ప్రతిష్ఠించి 12ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆలయంలో మూడు రోజులు సంప్రోక్షణ మహోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. 13న తిరు కల్యాణ మహోత్సవం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉత్సవాల్లో వక్తలు మాతృశ్రీ యోగినీ మాత, రామానుజ సహస్రాబ్ధి రూపశిల్పి డీవీఎన్ ప్రసాద్ తమ ప్రవచనాలు ఉంటాయన్నారు. మహోత్సవ కార్యక్రమానికి సాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డి, ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

మృతుడి కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ


నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షులు

అడవిదేవులపల్లి : అడవిదేవులపల్లి మండలం కొత్తనందికొండ గ్రామానికి చెందిన రమావత్ రవి అనారోగ్యంతో శనివారం చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఆదివారం ఆ కుటుంబాన్ని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, డీసీసీ అధ్యక్షులు కేతావత్ శంకర్‌నాయక్‌లు పరామర్శించారు. మృతిపై సంతాపం వ్యక్తం చేశారు. అనంతరం అడవిదేవులపల్లి గ్రామంలోని భాస్కర్‌రావు కుంట చెరువును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ చెరువులో నీటిని నింపించేందుకు కృషి చేస్తాన్నారు. అదే విధంగా అకాల మృతి చెందిన రమావత్ రవి కుటుంబానికి తనవంతు సహాయంగా గ్రామానికి చెందిన యువత రూ.40వేలను ఆ కుటుంబానికి అందజేశారు. ఆయన వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాలునాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాదిల శ్రీనివాస్, నాయకులు నాగేశ్వర్‌రావు, లక్ష్మయ్య, అశోక్ ఉన్నారు.

కార్మికులకు చీరల పంపిణీ


చీరలు పంపిణీ చేస్తున్న ఎంపీటీసీ రాధిక

డిండి : మండల కేంద్రంలో పనిచేస్తున్న మహిళా సఫాయి కార్మికులకు ఎంపీటీసీ రాధిక తన జన్మదినాన్ని పురస్కరించుకుని ఆదివారం చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ దేవరకొండ అసెంబ్లీ కన్వీనర్ ఏటీ కృష్ణ రాఘువ, సాయి, అంజి, సురేష్, గణేష్, శ్రీను, అమృత్ తదితరులు పాల్గొన్నారు.

రేపు మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా

నల్లగొండటౌన్ : మున్సిపల్ కార్మికులకు పీఎఫ్ చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 12న నల్లగొండ మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించనున్నట్లు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ పట్టణ అధ్యక్షుడు ఎండీ సలీం, సీఐటీయూ జిల్లా కార్యదర్శి దండంపల్లి సత్తయ్య అన్నారు. ఆదివారం సుందరయ్య భవన్‌లో నిర్వహించిన మున్సిపల్ కాంట్రాక్టు కార్మికుల సమావేశంలో వారు మాట్లాడారు. మున్సిపాలిటీ పరిధిలో పని చేస్తున్న 110 మంది కాంట్రాక్టు కార్మికులకు పీఎఫ్, ఈఎస్ఐ చెల్లించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సునిత, విజయ, మహేష్, యాదయ్య, జోజి, పార్వతమ్మ, పాల్గొన్నారు.

సావిత్రీబాయి పూలే సేవలు మరువలేనివి

దేవరకొండ : మహిళల హక్కుల కోసం ఎన్నో ఉద్యమాలు చేసిన సావిత్రీబాయి పూలే సేవలు మరువలేనివని బీసీ సంక్షేమ సంఘం నాయకులు పేర్కొన్నారు. ఆదివారం దేవరకొండ పట్టణంలోని రహదారి బంగ్లా వద్ద సావిత్రీబాయి పూలే 127వ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే సీపీఐ కార్యాలయంలో ఆ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి సావిత్రీబాయి పూలే వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘాల, పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ టౌన్ : మహిళల విద్యాభివృద్ధికి, బడుగు బలహీన వర్గాలకు విజ్ఞానాన్ని అందించిన సావిత్రీబాయి పూలే వర్ధంతిని మిర్యాలగూడ పట్టణ కేంద్రంలో నిర్వహించారు. బీఆర్ అంబేడ్కర్ పట్టణ యువజన సంఘం ఆధ్వర్యంలో గాంధీ పార్క్ పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రీబాయి పూలే చిత్రపటానికి ఎమ్మార్పీఎస్ జాతీయ నేత దైద సత్యం మాదిగ పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే బీసీ జేఏసీ ఆధ్వర్యంలో ఆ సంఘం నేత మారం శ్రీనివాస్, బీసీ బాలికల వసతి గృహంలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆ సంఘం నాయకులు బంటు వెంకటేశ్వర్లు ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సావిత్రీబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.


మిర్యాలగూడ టౌన్ : నివాళులర్పిస్తున్న దైద సత్యం మాదిగ


మిర్యాలగూడ టౌన్ : బీసీ భవనంలో నివాళులర్పిస్తున్న నాయకులు


మిర్యాలగూడ టౌన్ : బీసీ బాలికల వసతి గృహంలో నివాళులర్పిస్తున్న విద్యార్థినులు


మిర్యాలగూడ టౌన్ : తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో..


దేవరకొండ : సావిత్రీబాయి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యాక్షుడిగా జయక్రిష్ణ


నియామక పత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే

త్రిపురారం : మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యాక్షుడిగా మండల కేంద్రానికి చెందిన జయక్రిష్ణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.సాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి మండల కేంద్రంలో జయక్రిష్ణకు నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జయ క్రిష్ణ మాట్లాడుతూ.. తన నియామకానికి సహకరించిన జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రాజా రమేష్, సాగర్ నియోజక వర్గ అధ్యక్షుడు నాగరాజు మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బుచ్చి రెడ్డి, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు పీబీ రవి, ఎంపీపీ గౌరవ సలహాదారు అనుముల శ్రీనివాస్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బిట్టు రవి కుమార్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ధనావత్ భాస్కర్ నాయక్, ఆలంపల్లి జానయ్య, కసిరెడ్డి నరేష్, అనుముల నర్సి రెడ్డి, పాలగాని సైదులు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

లింగమంతుల స్వామికి దిష్టిపూజ

నిడమనూరు: మండలంలోని ఎర్రబెల్లి గుట్టపై కొలువైన లింగమంతుల స్వామికి ఆదివారం రాత్రి దిష్టి పూజ చేశారు. ప్రతి రెండేళ్లకు ఒకసారి లింగమంతుల స్వామి జాతర నిర్వహిస్తారు. ఈ నెల 23 నుంచి 26వ తేదీ వరకు జాతర నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. జాతరకు ముందు వచ్చే అమావాస్య రోజు రాత్రి దిష్టి(పూజ) తీయడం ఆనవాయితీగా వస్తోంది. సోమవారం ఉదయం లింగమంతుడికి మూగజీవాన్ని బలిచ్చి యాదవ కుల పెద్ద ఆధ్వర్యంలో జాతరకు శ్రీకారం చుట్టనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మసిముక్కు మట్టయ్యయాదవ్, యాదవులు ఉన్నారు.

ప్రజా సంఘాల సభ్యత్వ నమోదు

చిట్యాల: మండలంలోని నేరడ గ్రామంలో ప్రజా సంఘాల సభ్యత్వ నమోదును వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారీ అయిలయ్య ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో భాగంగా సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీ మేరకు వ్యవసాయ కార్మికుల కుటుంబానికి రూ.12వేలు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. సంఘం జిల్లా అధ్యక్షుడు చినవెంకులు, నగేష్, సరోజ, నర్సింహ ఉన్నారు.

పేరూర్ శివాలయం వద్ద మహా అన్నదానం


శివాలయం వద్ద మహాఅన్నదానం నిర్వహిస్తున్న బుసిరెడ్డి ఫౌండేషన్ సభ్యులు

హాలియా : మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా పేరూర్‌లోని స్వయంభూ సోమేశ్వర స్వామి ఆలయం వద్ద బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి ఆధ్వర్యంలో భక్తులకు ఆదివారం మహాఅన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. స్వయంభూ సోమేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించిన మూడు రోజుల పాటు నిర్వహించిన ఉత్సవాల్లో సుమారు 3వేల మంది భక్తులకు మహాఅన్నదానం ఏర్పాటు చేసినట్లు బుసిరెడ్డి ఫౌండేషన్ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ రిక్కల కొండారెడ్డి, కమిటీ సభ్యులు చెన్నబోయిన శ్రీనయ్య, యడవెల్లి సునిత, జానపాటి వెంకన్న, సైదాచారి, ఆంగోతు పాండునాయక్, దుండిగల నర్సింహ పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం


పెద్దవూర : అపూర్వ సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు, గురువులు


కొండమల్లేపల్లి : ఆనాటి గురువులతో పూర్వవిద్యార్థులు


గుర్రంపోడు : సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

పెద్దవూర : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 2005–2006 బ్యాచ్‌కు చెందిన ఎస్ఎస్‌సీ విద్యార్థులు ఆదివారం పాఠశాలలో పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనాటి గురువులకు విద్యార్థులు పూలమాల వేసి, శాలువాలతో ఘనంగా సన్మానించి పాదాభివందనాలు చేశారు. నాటి గుర్తులకు స్మరించుకుంటూ గురువులు బోధించి బోధనతో తాము ప్రయోజకులుగా మారామని విద్యార్థులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాటి ఉపాధ్యాయులు డాకాల్‌రెడ్డి, నురుద్దీన్, భాసిత్ ఆలీ, నారాయణరెడ్డి, వెంకన్న, శ్రీనివాస్, యాదయ్య, విద్యార్థులు దినేష్ నాయక్, రమేష్, డైమాండ్ బ్రదర్స్, జ్యోతి పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి : ఇరవై ఏళ్ల నుంచి పెద్దవూర సిద్ధార్థ విద్యానికేతన్ ఉన్నత పాఠశాలలో కలిసి చదువుకున్న పదోతరగతి విద్యార్థులందరూ ఆదివారం కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని సాయి ఫంక్షన్ హాల్‌లో పూర్వవిద్యార్థుల సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆనాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. తమకు విద్యాబుద్దులు నేర్పిన గురువులను శాలువాలు, పూలమాలలు, మొమెంటోలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సిద్ధార్థ విద్యానికేతన్ వ్యవస్థాపకులు వడ్లపల్లి వెంకటేశ్వర్‌రెడ్డి, నిర్వాహకులు చెలికంటి వెంకటయ్య, కర్ణసైదిరెడ్డి, ఆనాటి ఉపాధ్యాయులు నాగేశ్వర్‌రావు, ఏడుకొండలాచారి, నరసింహా, వెంకటేశ్వర్లు, సైదులు విద్యార్థులు రాజశేఖర్, జె.వెంకటేశ్వర్లు, మురళీకష్ణ, శ్రావణి, వెంకటేశ్వర్లు, వసంత, లక్ష్మి, సంధ్య, కోటమ్మ, రమాదేవి, జయమ్మ, శ్రీలత పాల్గొన్నారు.

గుర్రంపోడు : మండలంలోని పిట్టలగూడెం జెడ్పీ ఉన్నత పాఠశాలలో 2003–04 పదోతరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ఆనాటి గురువులను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గురువులు ఎ. అశోక్‌కుమార్ రావు, శ్రీనివాస్, కె. విష్ణువర్ధన్‌రెడ్డి, అయిటిపాముల యాదగిరి, యాదగిరిరెడ్డి పులిరాజు తదితరులు పాల్గొన్నారు.